నేడు
విలేకరులు కావలెను
అనతికాలంలోనే పత్రికారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేడు తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. తెలంగాణలోని 33 జిల్లాల్లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు. nedudailynews@gmail.comకు బయోడెటా పంపగలరు.
9346984911
9133445456

సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY



ఉద్యోగుల బిల్లులకు మోక్షం..
రూ.700 కోట్లు విడుదల
03

ఆదివారం | 31.08.2025 | సంపుటి : 3 | సంచిక :126 | పేజీలు : 8 | వెల : 2/- | www.nedudailynews.com

# స్థానిక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్




**ఎన్నికల కమిషన్‌కు లేఖ**

**రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత**

**పంచాయతీరాజ్ చట్ట సవరణకు ఆమోదం**

**గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్**

**తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయాలు**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది.

'అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది.'

హైదరాబాద్,ఆగస్ట్30: తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి - మిగతా 2వ పేజీలో

## ప్రారంభమయిన అసెంబ్లీ

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా

3వ పేజీలో..



# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

**మోడీ - చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి**

**శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్**

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు.

న్యూఢిల్లీ,ఆగస్ట్30: ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా - మిగతా 4వ పేజీలో



# రెండు రోజులంటే ఎలా?



**కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం**

**వరదలపై చర్చిద్దామంటే బురద రాజకీయం**

**అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు.

హైదరాబాద్,ఆగస్ట్30: అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని - మిగతా 2వ పేజీలో

# పీసీ ఘోష్ కాదు.. పీసీసీ ఘోష్

**కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపై చర్చకు సిద్ధం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి**

**గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన**

**ఎరవుల కొరతపై విమర్శలు**

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు.



హైదరాబాద్,ఆగస్ట్30: కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి - మిగతా 2వ పేజీలో



# గోదావరికి పోటెత్తిన వరద

**నీట మునిగిన బాసర వీధులు**

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయ-ంమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవం-ణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జిలు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు.




# పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యుని స్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాల న్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూని స్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

- గతంలో మేం అడిగితే ఇవ్వలేదే : డిప్యూటీ సీఎం భట్టి
- సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధం : మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు– వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తోందని వివరించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## మరోమారు కాళేశ్వరంపై హరీశ్‌రావు పిటిషన్

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న**

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# పీసీ ఘోష్ కాదు.. పీసీసీ ఘోష్

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు– పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు– వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ–ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు– అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు




# యూరియా కొరతపై బిఆర్‌ఎస్ డ్రామాలు

**వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు**
**మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ–ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.



## ప్రజా సమస్యల కోసం సురవరం నిరంతర పోరాటం

**విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు**
**సురవరానికి నివాళి అర్పించిన నేతలు**

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు– చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు– బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు– వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు– పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు– టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు– చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.



# గోదావరికి పోటెత్తిన వరద

**నీట మునిగిన బాసర వీధులు**

**ఆదిలాబాద్, ఆగస్ట్ 30 :** నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు– లాడ్జులు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ–చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు–ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

## గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

**విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత**

**చెన్నై, ఆగస్ట్ 30 :** విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు– మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు రోజుకు 12–18 గంటలు పనిచేయాల్సి వస్తుందని.. కొన్నిసార్లు ఒకే షిఫ్ట్‌లో 24 గంటలు కూడా విధుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటు–దన్నారు. మరికొందరిలో అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఉండొచ్చని తెలిపారు.

## రైతులపై స్పందన లేని సిఎం రేవంత్

**బిజెఎల్‌పినేత ఎలేటి విమర్శలు**

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ–ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు– అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్, ఆగస్ట్30 :** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ–(బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## ఢిల్లీలో దారుణం

**ప్రసాదం కోసం సేవకుడిపై దాడి**
**దుండగుల కర్రల దాడిలో మృతి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30 :** దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫత్తేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పనిచేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు– పోలీసులు పేర్కొన్నారు.

# రెండు రోజులంటే ఎలా?

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం
- మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం" అని హరీశ్ రావు తెలిపారు. "వరదలపై చర్చిద్దామంటే... వరదలు ప్రాధాన్యత కాదు, బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది," అని హరీశ్ రావు పేర్కొన్నారు. "రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని" ఆయన ధ్వజమెత్తారు.

### ప్రభుత్వ ధోరణిపై విమర్శలు

"వరదలు, ఎరువులపై చర్చించాలని బీఏసీ సమావేశంలో మేము కోరాం. కానీ ఆ రెండింటిపై చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. "వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేము కోరాం. వీటితో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటురోగాల గురించి, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటు పేరుతో జరుగుతున్న అక్రమాలు, సీఎం కుటుంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న బాధలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం," అని ఆయన వివరించారు. "ఇవి చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే, రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే, ఇవాళ రేపు, ప్రజా సమస్యలపై చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు," అని హరీశ్ రావు ధ్వజమెత్తారు. "ప్రభుత్వ ధోరణి చూస్తే, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దానిపై చర్చకు సిద్ధం. పీపీటీకి అవకాశం ఇవ్వండి... ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం," అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు చేశారు.

### రైతు సమస్యలపై చీమకుట్టినట్టు కూడా లేదు

"రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి, తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఎరువులపై చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా? ఎజెండా నిర్ణయించకపోవడమేనా?" అని ఆయన ప్రశ్నించారు. "ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని" హరీశ్ రావు మండిపడ్డారు.

## మాదక ద్రవ్యాల కట్టడికి ప్రజా ఉద్యమం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** మాదక ద్రవ్యాల కట్టడికి ప్రజా ఉద్యమం అవసరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ఓయూ న్యాయ విభాగం, విజన్-2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా ఓయూ దూరవిద్యా కేంద్రం ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఓ వలంటీర్ ముందుకు వచ్చి డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనకపోతే ఈ సమస్య నుంచి బయటపడలేమన్నారు. ఈ కార్యక్రమంలో సీబీఐ విశ్రాంత జేడీ లక్ష్మీనారాయణ, విజన్-2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ హరిచరణ్, ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.నరేశ్‌రెడ్డి, ఓయూ లా కళాశాల డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, వీసీ ఓఎస్డీ ప్రొ.జితేందర్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.



## హరీశ్‌రావు 'లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు' విడ్డూరం

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ నివేదికను సస్పెండ్ చేయాలని మాజీమంత్రి హరీశ్‌రావు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే భారత రాష్ట్ర సమితి ఈ ప్రయత్నాలు చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మదన్‌మోహన్‌రావు, అనిరుధ్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వచ్చి రాష్ట్రంలో సమస్యలపై చర్చలో పాల్గొనాలి. అసెంబ్లీకి రాకుంటే ఆయనకు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదు. గతంలో పీపీ ప్రజంటేషన్‌కు సభలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ కోరితే నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు వారు అనుమతి కోరడం హాస్యాస్పదం. కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి జరగకపోతే కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చకు హరీశ్‌రావు ఎందుకు భయపడుతున్నారు? కేంద్రం నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత ఏర్పడింది' అని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

- రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం
- సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు



**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దించింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

### స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని నిర్ణయం

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ-హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఈటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపై కూడా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లో జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కి పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది.

### 42 శాతం రిజర్వేషన్లకు నిరసన

కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు హరీశ్ రావు వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది.

### అజారుద్దీన్‌కు అవకాశం

కానీ ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే, ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే, బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తామన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాలపై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022-23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జ్‌లను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.



## ఉద్యోగుల బిల్లులకు మోక్షం..

### రూ.700 కోట్లు విడుదల

**హైదరాబాద్:** ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. శనివారం ఏకంగా రూ.700 కోట్లను ఆర్థికశాఖ అన్ని శాఖల ఉద్యోగుల వేతన ఖాతాల్లో జమ చేసింది. వీటిలో గత 20 నెలలుగా పెండింగులో ఉన్న సప్లిమెంటరీ వేతన బిల్లులకు ఒకేసారి రూ.392 కోట్లు విడుదలయ్యాయి. ప్రతినెలా జీతభత్యాలకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుంచి బిల్లులను ఖజానా శాఖకు దాఖలు చేయడం ఆనవాయితీ. వీటిని దాఖలు చేసే సమయంలో ఎవరైనా ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన వివరాలు పెండింగులో ఉంటే సప్లిమెంటరీ పద్దు కింద మళ్లీ బిల్లును అదే కార్యాలయం దాఖలు చేస్తుంది. ఇలా గత రెండేళ్లలో దాఖలు చేసిన సప్లిమెంటరీ వేతన బిల్లులకు ఇంకా రూ.1,900 కోట్లను ఆర్థికశాఖ విడుదల చేయాల్సి ఉంది. వీటితోపాటు ఉద్యోగులకు సంబంధించిన అన్ని బిల్లులకు నెలనెలా రూ.700 కోట్ల చొప్పున దశలవారీగా ఇస్తామని జూన్‌లో మంత్రివర్గం ప్రకటించింది. కాగా, ఈ నెలకు సంబంధించిన రూ.700 కోట్లను శనివారం ఉద్యోగుల ఖాతాల్లో వేసినట్లు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. సప్లిమెంటరీ వేతన బిల్లులతోపాటు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బిల్లులకు మరో రూ.308 కోట్లను చెల్లించినట్లు తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్‌దారుల జాయింట్ యాక్షన్ కమిటీ(ఐకాస) ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఇంకా ఉద్యోగుల బిల్లులకు రూ.10 వేల కోట్ల వరకు రావాల్సి ఉందన్నారు.

## సోషల్ మీడియాలో బ్లాక్ చేసిందని అమ్మాయి గొంతు కోశాడు

**గాంధీనగర్:** గుజరాత్‌లోని భుజ్‌లో దారుణ ఘటన చోటుచేసుకొంది. సోషల్‌మీడియాలో బ్లాక్ చేసిందనే కోపంతో ఓ 20 ఏళ్ల అమ్మాయిని, పక్కింటి అబ్బాయి హత్య చేసిన ఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. బాధితురాలి కుటుంబం గాంధీధామ్‌లోని భరత్‌నగర్‌లో నివాసం ఉంటోంది. వారి ఇంటి పక్కనే నిందితుడు మోహిత్ సిద్ధపారా(22) కుటుంబం కూడా నివసిస్తోంది. బాధితురాలు భుజ్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ బీసీఏ చదువుతోంది. ఇరుగుపొరుగువారు కావడంతో వారిద్దరికి ముందు నుంచి పరిచయం ఉంది. గతంలో ప్రేమించుకున్న వారిద్దరు మధ్య గొడవలు తలెత్తడంతో విడిపోయారు. తల్లి సలహా మేరకు బాధితురాలు మోహిత్ నంబర్‌ను బ్లాక్ చేసింది. దీనిని తట్టుకోలేకపోయిన మోహత్ స్నేహితుడితో కలిసి బాధిత యువతి చదివే కళాశాల దగ్గరకు వెళ్లాడు. సోషల్ మీడియాలో ఎందుకు బ్లాక్ చేశావని సంస్కార్ పాఠశాల సమీపంలో అమ్మాయితో గొడవపడ్డాడు. ఇకపై తనను ఇబ్బంది పెట్టొద్దని, మళ్లీ కలవడానికి ప్రయత్నించొద్దని ఆ అమ్మాయి గట్టిగా చెప్పింది. దీంతో పట్టరాని కోపంతో నిందితుడు అకస్మాత్తుగా దాడిచేసి ఆ అమ్మాయి గొంతుకోశాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన స్నేహితుడిని కూడా కత్తితో గాయపరిచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటిరోజు మరణించింది. ఈ ఘటనపై కచ్ ప్రాంతంలో తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం అయ్యాయి. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు మోహిత్‌ను అదుపులోకి తీసుకుని, అతనిపై హత్య కేసు నమోదు చేశారు.

## బిహార్ ఎన్నికల్లో ఒక్క ఓటూ

# చోరీ కానివ్వం: రాహుల్



**బిహార్ :** భాజపా, ఆరెస్సెస్, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఆరోపించారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా శనివారం బిహార్‌లోని ఆరాలో ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ నేతలు తేజస్వీ యాదవ్, అఖిలేశ్ యాదవ్‌తో కలిసి రాహుల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో భాజపాపై రాహుల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని ఆరోపించారు. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని చెప్పారు. ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో తాను కలిసి ఉన్న ఫొటోను ఎక్స్‌లో రాహుల్ షేర్ చేశారు. "ఇద్దరు సోదరులు కలిశారు. ఓట్ల దొంగలిక నాశనమే. ఈ యాత్రలో పాల్గొని నాకు, తేజస్వికి మద్దతిచ్చిన అఖిలేశ్‌కు ధన్యవాదాలు" అని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ 'ఓటు చోరీ' ఆరోపణలపై కేంద్ర మాజీ మంత్రి ఉమాభారతి స్పందించారు. "కేవలం ఎన్నికల కమిషన్‌తో ఎన్నికలు నెగ్గలేం. ప్రజల హృదయాలను గెలుచుకోవడం ద్వారానే సాధ్యం" అని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు.



## ప్రియుడి కోసం పారిపోయి.. మరో వ్యక్తితో పెళ్లి

**ఇండోర్:** ప్రియుడి కోసం పారిపోయిన ఓ యువతి సినీ ఫక్కీలో వేరే వ్యక్తిని పెళ్లి చేసుకొని ఇంటికి తిరిగొచ్చిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగింది. స్థానిక ఎంఐజీ పోలీసుస్టేషన్ పరిధికి చెందిన శ్రద్ధా తివారీ అనే యువతి తన ప్రియుడు సార్థక్‌ను పెళ్లాడేందుకు ఇంటినుంచి పారిపోయింది. అతడి కోసం రైల్వేస్టేషన్‌కు వెళ్లిన ఆ యువతికి ప్రేమికుడు కనిపించలేదు. తనకు పెళ్లి ఇష్టం లేదని ప్రియుడి నుంచి ఫోన్ వచ్చింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన శ్రద్ధా ఇంటికి తిరిగి వెళ్లకుండా రైలు ఎక్కేసింది. ఎక్కడికి వెళ్లాలో తెలియక రత్లామ్ స్టేషన్‌లో దిగింది. అక్కడ కరణ్‌దీప్ అనే వ్యక్తి తారసపడ్డాడు. ఇండోర్‌లో ఆమె చదువుకున్న కళాశాలలో అతడు ఎలక్ట్రీషియన్‌గా పని చేసేవాడు. ఏం జరిగిందని కరణ్ అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. ఇంటికి తిరిగి వెళ్లాలని సలహా ఇచ్చినా ఆమె నిరాకరించింది. పెళ్లి చేసుకునేందుకే ఇల్లు వదిలి వచ్చానని, ఒకవేళ అలా జరగకుంటే తాను బతకలేనని చెప్పింది. ఆమెకు సర్దిచెప్పడానికి కరణ్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరకు తానే పెళ్లి చేసుకుంటానని ప్రతిపాదించడంతో ఆ యువతి అంగీకరించింది. ఇద్దరూ పెళ్లి చేసుకొని మందసౌర్‌కు వెళ్లారు. అనంతరం ఆ జంట స్థానిక పోలీసుస్టేషన్‌కు వచ్చి ఈమేరకు తన వాంగ్మూలం ఇచ్చింది. ఇద్దరినీ పది రోజులు విడివిడిగా ఉంచుతానని అమ్మాయి తండ్రి అనిల్ తివారీ చెప్పారు. అప్పటికీ ఒకరినొకరు ఇష్టపడితే వారి పెళ్లిని అంగీకరిస్తానని అన్నారు.

## 7న యాదగిరిగుట్ట క్షేత్రంలో ఆలయాల మూసివేత

**యాదగిరిగుట్ట :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబరు 7వ తేదీ ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట పంచనారసింహ దేవాలయంతో పాటు ఉప, అనుబంధ ఆలయాలు ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల్లోపు నిత్య కైంకర్యాలు, నివేదన నిర్వహించి ద్వార బంధనం చేస్తారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు ఉదయం 7, 10 గంటలకు రెండు దఫాలుగా నిర్వహిస్తారు. ఆ రోజు రాత్రి 9:56 గంటలకు గ్రహణం మొదలై అర్ధరాత్రి 1:26 గంటలకు వీడుతుందని ఆలయ ఈవో వెంకట్రావు పేర్కొన్నారు. తెల్లారి సోమవారం వేకువ జామున 3:30 గంటలకు ఆలయాలను తెరిచి సంప్రోక్షణ పర్వాలు చేపట్టి, నిత్య ఆరాధనలకు శ్రీకారం చుడతారు.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట!



ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి.

హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో పాటు పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది.

ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విద్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డికి వామపక్షాల మద్దతు

- ఆయన గెలుపు అవసరమని వెల్లడి
- ఐదు వామపక్షాల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30 :** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయన్ని తమ అభ్యర్థిగా పూర్తిగా మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలియజేశారు. జాతీయ ప్రయోజనాలపై ఉన్న ప్రాధాన్యతను గుర్తిస్తూ, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసి, జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలని ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి భారత రాజ్యాంగానికి సంబంధించిన కీలక విలువలు ా ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం ా పట్ల అచంచలమైన నిబద్ధత చూపిన ప్రముఖ న్యాయ నిపుణుడు. ఈ గుణాల కారణంగా ఆయన ప్రజల్లో గౌరవం మరియు విశ్వసనీయత పొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు కేవలం గణాంకాల పోటీ కాకుండా, భవిష్యత్ భారత దేశం గురించి ప్రాథమికంగా రెండు విభిన్న అభిప్రాయ ధోరణుల మధ్య పోటీగా రూపాంతరమవుతున్నాయి. ఒక వైపు, మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు పోరాటం కొనసాగుతుంటే, మరొక వైపు, బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం రాజ్యాంగం, ఎన్నికల కమిషన్, గవర్నర్లు వంటి పదవులను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు విజ్ఞప్తి చేశారు.

### జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి


జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వా న్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ, శుక్రవారం లోక్‌సభ, రాజ్య సభ ఎంపీలకు లేఖలు రాయనున్నట్లు తెలిపారు. ఉప రాష్ట్రపతి స్థానంలో తనకు అవకాశం ఇవ్వడం ద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇండియా బ్లాక్ కూటమి వెలుపల ఉన్న వ్యక్తులు కూడా తనకు మద్దతు తెలపడం పట్ల కృతజ్ఞుడని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ మరియు దేశ భవిష్యత్ కోసమే ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు తెలిపారు.

### మహారాష్ట్ర నేతలతో భేటీ

ఆయన శివసేన (యూబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగను న్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతివ్వాలని కోరారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు.

# మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులు

- మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి
- శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30 :** ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ పరిస్థితులు మారుతున్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంలో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండవని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం, శత్రుత్వం అని ఏవీ ఉండవని, అలాగే శాశ్వత మిత్రులు లేదా శత్రువులు ఉండవని ఆయన పేర్కొన్నారు. కేవలం ఏ దేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన అన్నారు. అలాగే, రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ వీడియో సదస్సులో ఆయన మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి–ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోడీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు ఎదుగుతున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈ నేపథ్యం లో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకమని ఆయన అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరని, శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని ఆయన వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే ముఖ్యమైనవని చెప్పారు. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని ఆయన స్పష్టం చేశారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం అని అన్నారు. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ప్రస్తుతం అది రూ.24,000 కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే, భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా, ఎగుమతిదారుగా మారుతుందని ఆయన వెల్లడించారు. మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు, దూరదర్శి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాలు విధించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు, గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణంలో, ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలని కొన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే, ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోగలవని అంటున్నారు.



# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్, ఆగస్ట్ 30 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచ్చింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తృత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీం కోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. నూతనంగా ఎన్నికైన శాసనమండలి సభ్యులను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అసెంబ్లీలో మరోవైపు, ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. గోపీనాథ్ మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేసుకున్నారు. 1985 నుండి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా సత్సంబంధాలు కలిగి ఉండేవారని అన్నారు. విద్యార్థి నేతగా, ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని రేవంత్ గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని తెలిపారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలచివేసిందని, గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రేవంత్ చెప్పారు: "రాజకీయా ల్లో పార్టీల మధ్య వేరుపడినప్పటికీ, వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడిగా ఉన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారు. 1987–88లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా, 1988–93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు." గోపీ, ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గోపీ నాథ్ ఘనత సాధించారు. "గోపీనాథ్ చూస్తుంటే క్లాస్‌గా కనిపిం చినా, జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్," అని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలిపారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "గోపీనాథ్‌తో నాకు చిరకాల మిత్రత్వం ఉంది," అని అన్నారు. అనంతరం కెటిఆర్, ఇతర సభ్యులు కూడా గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. తర్వాత, సభ సోమవారానికి వాయిదా పడింది.

### మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి : కెటిఆర్

జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు–. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.



# మరోమారు పెరిగిన బంగారం ధర

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30 :** దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు– ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు– రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు– మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు– కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు– రూ.131 వద్ద విక్రయాలు జరగుతున్నాయి.



కూకట్‌పల్లి, నేడు న్యూస్ : శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని మాధవరం కాలనీ సంపద ఎంక్లేవ్ అపార్ట్మెంట్, కమల ప్రసన్న నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానికులతో కలసి పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.



## గణపతి ఉత్సవాల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**వరంగల్, నేడు బ్యూరో :** వరంగల్ నగర పరిధిలోని డీజిల్ కాలనీ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 46వ గణపతి ఉత్సవాల లో భాగంగా శనివారం దువ్వ రేవతి రాజ్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం చే ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35 మంది చిన్నారులు, సూర్యారావు, సురేష్, ఆంజనేయులు, శంకరయ్య, పద్మారావు, దేవాలయ అర్చకులు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీ సాయినగర్‌లో గణపతి నవరాత్రులు

### ముఖ్యఅతిథిగా పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

**పీర్జాదిగూడ, నేడు న్యూస్:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పీర్జాదిగూడ నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని పీర్జాదిగూడ నగర పరిధిలోని శ్రీ సాయినగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ వద్ద గణనాథుని 3వ రోజు పూజా కార్యక్రమంలో హేమలత భాస్కర్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి లంబోదరునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

**వరంగల్, నేడు బ్యూరో :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సిబ్బంది ప్రజా మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత సదుపాయాలను సమీక్షించి వాటిని ప్రతిరోజు శుభ్రంగా సక్రమంగా ఉంచాలని కార్మికులకు అధికారులు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల నుంచి కుటుంబాలు సురక్షితంగా ఉండేందుకు అవసరమైన సూచనలు జాగ్రత్తల గైడులను ప్రజలకు అందజేశారు.



## నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం

**మొయినాబాద్ నేడు న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీంభరత్ పేర్కొన్నారు. నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ లోని తన కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనారోగ్యం తో బాధపడుతూ వివిద ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనిందించడం జరుగుతుందని చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు తమ్మళి మాణయ్య, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, ఫిషర్మెన్ కాంగ్రెస్ పార్టీ విభాగం మండల అద్యక్షుడు భిక్షపతి,అజీజ్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యం

### వరంగల్ ఎంపీ కడియం కావ్య



**వరంగల్, నేడు బ్యూరో :** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీని కోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని తెలియజేసారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెడు తుందన్నారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతేకాకుండా మహి ళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి నేనెప్పుడూ ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో.. ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

- బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేసిన కమిషనర్



**బోడుప్పల్, నేడు న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని బోడుప్పల్ నగర కమిషనర్ ఏ. శైలజ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 2వ దశలో భాగంగా 27వ డివిజన్, 28 డివిజన్ లకు చెందిన 45 మంది లబ్దిదారులకు శనివారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఏ. శైలజ మాట్లాడుతూ.. లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర కమీషనర్ ఎ. శైలజా, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, హౌసింగ్ ఎ.ఇ. అల్లాజీ, మాజీ కార్పొరేటర్స్ పోగుల నర్సింహా రెడ్డి, కొత్త చందర్ గౌడ్, చీరాల నర్సింహా, భూక్య సుమన్, బంగారం అంజలి శ్రీధర్ గౌడ్, జక్కల జయ రాములు 27, 28 డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే 'కళా ఉత్సవ్'

- మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య
- పాలకుర్తిలో ఘనంగా కళా ఉత్సవ్




**పాలకుర్తి, నేడు న్యూస్:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడానికి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు నృత్యం, సంగీతం, నాటకం, దృశ్య కళలు వంటి వివిధ కళా రంగాలలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క సంస్కృతిని సాంప్రదాయాన్ని గౌరవించాలని, అది విద్యార్థి దశ నుంచే అలవాటు కావాలని అన్నారు. 2015 నుంచి కళోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్న 2025లో ఇంత ఘనంగా మండల స్థాయిలో నిర్వహించుకోవడం శుభ పరిణామం అన్నారు. ప్రథమ స్థాయిలో వచ్చిన వాళ్ళు జిల్లా స్థాయికి , అక్కడి నుంచి రాష్ట్రస్థాయికి, జాతీయ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.గతంలోమన మండలంలో పాల్గొన్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి దాకా వెళ్లారన్నారు.ఇక్కడ నుంచి వెళ్ళిన ప్రతి ఆక్టివిటీ కూడా మండల్ ని రిప్రజెంటివ్ చేయాల్సి ఉంటుందని మన మండలం ప్రథమ స్థానంలో ఉండాలని ఆశించారు.గత సంవత్సరం మన మండలం నుంచి జాతీయ స్థాయిలో కూడా వావిలాల విద్యార్థులు ఒక ఈవెంట్ లో వెళ్లడం జరిగిందని అన్నారు. తెలుగు బుర్ర కథలు విద్యార్థులు మళ్ళీ గుర్తు చేశారన్నారు. ప్రతి ఒక్కరు మండలానికి పేరు వచ్చేటట్లుగా ప్రయత్నం చేయాలన్నారు.జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 1న ఏకశిలా బిఈడి కళాశాల జనగామ యందు ఉంటుందని చెప్పారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులు 9 గంటలకు అక్కడికి చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శోభారాణి,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ అంజయ్య మండలంలోని యూనియన్ బాధ్యులు, జడ్జిమెంట్ లో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయులు గైడ్ టీచర్స్ సీనియర్ ఉపాధ్యాయుడు రమేష్ స్టాఫ్ సెక్రటరీ బలరాం, జడ్జ్ గా వ్యవహరించినటువంటి శేషగిరిరావు, సూర్య ప్రకాష్, శ్రీహరి,శ్రీగౌరీ,నరసింహమూర్తి, పి డి సోంమల్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో... పాలకుల నిర్లక్ష్యం వహించారు

- భాజాపా రాష్ట్ర నాయకులు మహేందర్
- పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి
- ఎమ్మార్వోకి బీజేపీ పార్టీ వినతిపత్రం అందచేత



**పాలకుర్తి,నేడున్యూస్:** పాలకుర్తి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ, పాలకుర్తి ఎమ్మార్వోకి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పాలకుర్తికి విద్యా రంగంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయకుండా పక్క మండలాలకు తరలించాయని ఆయన విమర్శించారు. పాలకుర్తి విద్య పరంగా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే బీజేపీ మండల పార్టీ తరుపున ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధమని తెలిపారు. పాలకుర్తిలో స్థలం లేనట్టుగా చెప్పడం కూడా సరికాదని, అందుకే ఎమ్మార్వోకు కూడా వినతి పత్రం అందించామని, ఆయననే ప్రభుత్వ స్థలం చూపెట్టాలని కోరినట్లు చెప్పారు. స్థలం లేదంటే అవసరమైతే రైతులు స్వచ్ఛందంగా స్థలాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పాలకుర్తి విద్యారంగ అభివృద్ధి కోసం ప్రజలు, రైతులు, ప్రతి ఒక్కరు కూడా రెడీగా ఉన్నారని ఆయన చెప్పారు. పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయకుంటే ఉద్యమానికి వెనుకాడబోమని తెలిపారు. మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ మాట్లాడుతూ, పాలకుర్తి ప్రజలు విద్యా పరంగా ఎప్పటి నుంచో వెనుకబడ్డారని, ఇప్పుడు మరోసారి అన్యాయం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు దేవరాజు, సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

**మొయినాబాద్ నేడు న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గణనాథులు 4వ రోజు భక్తులచే పూజలు అందుకుంటున్నారు.శనివారం మండల పరిధిలోని అమ్డాపూర్, బాకారం, నక్కలపల్లి, ఎత్ మార్పల్లి, కేతిరెడ్డిపల్లి,తోల్కట్ట ఆయా గ్రామాలలో గణనాథులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులచే పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం భక్తులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలలో విద్యార్థులు సైతం వినాయకులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.



## పారిశుధ్య పనుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీ

**పరకాల, నేడు న్యూస్ :** పట్టణంలోని పలు వార్డులలో పారిశుధ్య నిర్వహణ పనులపై మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బీసీ కాలనీ, మమత నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయించారు. ప్రైవేట్ ప్లాట్ లలోని నీటి నిల్వలను అందుబాటులో ఉన్న డ్రైనేజీలలోకి మళ్లించడం జరిగింది. అనంతరం సానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఎప్పటికప్పుడు ప్రజల ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు.



## మమతా నగర్ గణనాధుని సన్నిధిలో మహా అన్నదానం

**పరకాల నేడు న్యూస్ :** పరకాల పట్టణంలోని పదో వార్డు మమత నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహ దాత తాళ్లపల్లి వెంకటేశ్వర్లు కవిత సహకారంతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో మమతా నగర్ కాలనీవాసులు ముప్పిడి రంజిత్ మమత, దార్న రవీందర్ సత్యవతి చే స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భక్తులు గణేష్ మహారాజ్ కి జై అంటూ స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల నిర్వాహణ అనంతరం స్వామివారి మహా అన్నప్రసాద వితరణను స్వీకరించి స్వామి వారి కృపకు ప్రాప్తులైనట్లు మహా అన్నప్రసాద వితరణ దాతలు ముప్పిడి రంజిత్ దార్న రవీందర్తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు పరకాల పట్టణంలోనే మమతా నగర్ గణనాథుడు పెట్టింది పేరుగా నవరాత్రి తొమ్మిది రోజులు మమతా నగర్ కాలనీ వాసులంతా ఒక పండగ వాతావరణంను ఏర్పాటు చేసుకుంటూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఈ నేపథ్యంలో శనివారం రోజున నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంకు విచ్చేసి కార్యక్రమమును విజయవంతం చేసిన కాలనీవాసులకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బస్టాండ్ల అభివృద్ధి కోసం వినతి పత్రం

### రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట, నేడు న్యూస్ :** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గ అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దమ్మపేట,మందలపల్లి బస్టాండ్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని అలాగే అశ్వారావుపేట పట్టణంలో మినీ బస్టాండ్ ను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు.



# వృద్ధుల సంరక్షణ సమాజానికి పరీక్ష

(సి.హెచ్. ప్రతాప్)

**హైదరాబాద్, నేడు ప్రతినిధి:** భారతదేశంలో వృద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది. 2025 నాటికి ఈ వర్గం దేశ మొత్తం జనాభాలో 12 శాతం చేరుతుందని అంచనా. ఇది ఆరోగ్యరంగానికే కాకుండా సమాజానికీ పెద్ద సవాలుగా మారబోతోంది. అణుకుటుంబాల పెరుగుదల, పట్టణీకరణ వేగం, మహిళల ఉపాధి అవకాశాలు పెరగడం వంటి సామాజిక మార్పులు వృద్ధుల సంరక్షణను కష్టతరం చేస్తున్నాయి. ఆరోగ్యరంగం విషయానికొస్తే, వృద్ధుల వైద్యాన్ని ప్రత్యేకంగా సంరక్షించే జెరియాట్రిక్స్ విభాగం భారత్లో నిర్లక్ష్యం బారిన పడింది. వైద్య పాఠ్యాంశాలలో దీనికి పెద్ద స్థానం లేకపోవడంతో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది వృద్ధుల ప్రత్యేక అవసరాలను గుర్తించి సేవలందించలేకపోతున్నారు. ఫలితంగా వృద్ధాప్య జీవితం సవాళ్లమయంగా మారుతోంది. సామాజిక పరిస్థితులు కూడా అంతే ఆందోళనకరంగా ఉన్నాయి. ఒకప్పుడు సంయుక్త కుటుంబ వ్యవస్థలో వృద్ధులకు గౌరవం, భరోసా ఉండేది. ఇప్పుడు పిల్లలు ఉద్యోగాల కోసం దూరప్రాంతాలకు, విదేశాలకు వెళ్లిపోతుండటంతో వృద్ధులు ఒంటరిగా మిగిలిపోతున్నారు. దేశంలో వృద్ధాశ్రమాలు విస్తరించినా, వాటిలో చాలావరకు ప్రేమ, ఆప్యాయతల కంటే వ్యాపార ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ప్రభుత్వం 2007లో "తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టం"ను తీసుకొచ్చి పిల్లలే వృద్ధుల సంరక్షణ బాధ్యత వహించాలనే నిబంధన పెట్టింది. కానీ అమలులో అది ఫలితాలివ్వలేదు. చట్టం ఉండగానే వృద్ధుల సమస్యలు తగ్గకపోవడం మన సమాజం విలువలలో వచ్చిన మార్పుని చూపిస్తోంది. వృద్ధుల పట్ల గౌరవం చట్టంతో రాదుబీ చిన్న వయసులోనే పిల్లలకు అలవర్చాలి. ఇకనైనా ప్రభుత్వం వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక జెరియాట్రిక్ శిక్షణలు ఏర్పాటు చేయాలి. నర్సింగ్, వైద్యరంగంలో వృద్ధాప్య వైద్యాన్ని తప్పనిసరి అంశంగా విలీనం చేయాలి. సమాజం వృద్ధులను భారం కాదని, అనుభవ సంపద అని గుర్తించాలి. వారికి ఆర్థిక భద్రత, ఆరోగ్య సౌకర్యాలు, గౌరవం కల్పించే విధానాలు అత్యవసరం. వృద్ధుల సంరక్షణ కేవలం ఆరోగ్య సమస్య కాదు ు అది మన సమాజ మానవత్వాన్ని కొలిచే ప్రమాణం. నేటి వృద్ధులు నిన్నటి తల్లిదండ్రులు. వారి త్యాగాలతో నేటి తరాలు ఎదిగాయి. ఇప్పుడు వారిని సంరక్షించడం కేవలం విధేయత కాదు, న్యాయపరమైన బాధ్యత కూడా. వృద్ధుల భద్రత, గౌరవమే నూతన భారత సమాజానికి అసలు మానవతా ప్రమాణం.



## దాసు సురేష్ని పరామర్శించిన వరికేల కిషన్ రావు

**పరకాల, నేడు న్యూస్ :** బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ తండ్రి రిటైర్డ్ ఎస్సై రఘురాం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఈరోజు తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పరామర్శించారు. ఎర్రగట్టు గుట్టలోని దాసు సురేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మేరకు
# ఓటరు లిస్టు ప్రచురించాము

### మండల అభివృద్ధి అధికారి సంధ్య
### రాజకీయ నాయకులతో సమావేశం

**మొయినాబాద్ నేడు న్యూస్:** ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు, సమస్యలు ఉంటే తెలపాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల తహసీల్దార్ గౌత మ్ కుమార్, మండల ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారిగా, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరులిస్టులను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా 30వ తేదీ శనివారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదలలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని ఆయా రాజకీయ పార్టీల నాయకులను అడిగారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో మరణించిన వారి ఓటర్లను తొలగించకుండా అలాగే ఉంచడం ఏమిటిదని ప్రశ్నించారు. మండలంలోని ప్రతి గ్రామంలో 100-250 ఓటర్ల వరకు మరణించిన వారి ఓట్లు ఉన్నాయని సూచించారు. గ్రామాలలో ఒకే ఇంట్లో ఉంటున్న భార్యభర్తల ఓట్లు వేరు వేరు వార్డులలో నమోదు చేయడం ఏమిటని పేర్కొన్నారు. ప్రభుత్వం వార్డు సభ్యుల వారిగా కుటుంబ సభ్యుల ఓటర్లను వారి వారి వార్డులలో ఉండే విధంగా ఉ ఒడకుండా వేరు వేరు వార్డులలో ఉంచడం సరైనదేనా అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఓటరు లిస్టులను సరి చేసి భార్యభర్తల ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చూడాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని అన్నారు. ఈ పని అధికారులు చేయాల్సిన పని కాదా అని పేర్కొన్నారు. దీంతో అధికారులు ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని అందుకే ఓటరు లిస్టులను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి వెంకట్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, మర్రి రవీందర్ రెడ్డి, బీజేపీ చేవెళ్ల ఓబీసీ అధ్యక్షులు ఎలిగని వెంకటేష్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తోల్కట్ట రోడ్డు పనులు ప్రారంభంతో
# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### సర్దార్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ జంగయ్య



**మొయినాబాద్ నేడు న్యూస్:** మండల పరిధిలోని తోల్కట్ట చౌరస్తా నుంచి నక్కలపల్లి వరకు రీబిట్ రోడ్డు వనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ లకు గ్రామాల తరపున కృతజ్ఞతలు తెలువుతున్నామని సర్దార్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ జంగయ్య, కిసాన్ సెల్ మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని తోల్కట్ట చౌరస్తా నుంచి నక్కలపల్లి వరకు రీబిట్ పనులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 1.20 కోట్లతో వనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం తోల్కట్టలో మాట్లాడుతూ.. రీబిట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ ల కృషితో సీతక్క సహకారంతో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడం వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వారం రోజుల క్రితం చేవెళ్లలో జరిగిన ఓ సమావేశంలో సీతక్కకు ఇచ్చిన రోడ్డు అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందించడంతోనే ఈ పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాబాద్ దర్శన్ లు చొరవ తీసుకోని ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రోడ్డు అభివృద్ధితో పలు గ్రామాలతో పాటు ఆయా ప్రాంతాలు శంషాబాద్, షాబాద్, సర్దార్నగర్ వెళ్లేందుకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో చాకలి శ్రీశైలం, మల్లేష్, అమిత్గాఖాన్, కుమార్, సాజిత్ ఆలీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్వేష పూరిత పార్టీ

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్, నేడు న్యూస్ బ్యూరో:** దేశం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ని అకారణంగా దూషించడమే కాక ఆయన తల్లిపై కూడా అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తలు చేయడం సిగ్గుచేటని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ చౌరస్తాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వేషపూరిత పార్టీ అని, దానికి విలువలంటూ లేవని , విద్వేషాలను రెచ్చగొట్ట డమే ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నైజం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో బీహార్ రాష్ట్రం లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాల్లో ఆ పార్టీ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ ఆయన తల్లి పై అభ్యంతరకర రీతిలో వ్యాఖ్యలు చేయడం, రాహుల్ గాంధీ వాటిని ఖండించక పోవడం ఆయన విష సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్పా, మహిళా మోర్చా నాయకురాలు పిట్టల సరస్వతి, మార్త ఉషారాణి, స్వర్ణ, రాజేశ్వరి, ఉమాదేవి, స్వరూప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, ఫైర్తా ఆనంద్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ శ్రీరామోజు మోహన చారి, కార్యాలయ కార్యదర్శి పెద్ది నవీన్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, బోరిగం నాగరాజు, మరియ బిజెపి నాయకులు కర్నే రవీందర్, అంకాల జనార్ధన్, వైట్ల గణేష్, మామిడాల సతీష్, అల్లి అజయ్, జెట్లింగ్ శివ, గోల రాజకుమార్ మడిపల్లి నాగరాజు గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, పల్లగొల్ల అశోక్ యాదవ్



**మొయినాబాద్ నేడు న్యూస్:** వినాయక నిమజ్జనానికి పకడ్బం దీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లోని గండిపేట్ చెరువును పరిశీలించిన కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వినాయక నిమజ్జనం జరగాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వెంకటేశ్వర్ రెడ్డి, సంధ్యారాణి, బైకని మల్లేష్ యాదవ్, గ్రామ-స్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నాపురం చెరువును
# కాలుష్యం నుండి కాపాడండి : దశరథ్



**జవహర్ నగర్, నేడు న్యూస్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురం చెరువును కాలుష్యం నుండి కాపాడాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ మేనేజర్ నగేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నాపురం చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతామన్న హామీలను అధికారులు తుంగలో తొక్కారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో చెరువు కట్టకు మరమ్మత్తులు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో చెత్తను కుప్పలు కుప్పలుగా పోసి తగుల పెడుతుండడంతో కాలుష్యం వెదజల్లుతుందని తెలిపారు. చెరువు గుర్రపు డెక్కల తో నిండిపోయి నీరు కనపడని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త, గుర్రపు డెక్కల తో నిండిపోవడంతో చెరువు నుండి దుర్వాసన వస్తుందని అన్నారు. అధికారులు స్పందించి చెరువులో గుర్రపు డెక్కను తొలగించి పరిసరాలలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, అధ్యక్షులు డి. జంగయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు వెంకటాచారి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, శివానగర్ కార్యదర్శి కిరణ్, రైతు సంఘం నాయకులు ఎం. బాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి: నేడు న్యూస్ : గణనాథులను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి,




## వాహన దొంగను పట్టుకున్న పోలీసులు

**దేవరుప్పుల, నేడు న్యూస్ :** ఈ నెల 29న ఉదయం సుమారు 5:00గంటలకు దేవరుప్పుల మండలం,ధరావత్ తండా వాసి వాంకుడోత్ దేవా నాయక్ కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా 24 గంటల లోపు ఆ కేసును పాలకుర్తి సీఐ జానకి రామ్ పర్యవేక్షణలో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ పిఎస్ సిబ్బందితో చాకచక్యంగా ఆ కేసును చేదించారు.శాలిగౌరారం మండలం,మనిమద్దే గ్రామానికి చెందిన శివరాత్రి పవన్ అనే వ్యక్తి దొంగిలించి ఆ వివాహనాన్ని అమ్మడానికి వెళ్ళుచుండగా సింగరాజుపల్లి టోల్గేట్ వద్ద పట్టుకొని అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రతిభను చూపిన పాలకుర్తి సీఐ జానకి రామ్,దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్,సిబ్బంది అశోక్,యాకూబ్,యాకేష్,ఏవో సల్మాన్ పాషాను డిసిపి రాజ మహేంద్ర నాయక్,ఎసిపి అంబటి నరసయ్య అభినందించినారు.



## ఓల్డ్ ఏజ్ హెూమ్లో షఫీక్ రెహమాన్
# జన్మదిన వేడుకలు

### సుమారు 200 మందికి అన్నదానం

**కూకట్ పల్లి: నేడు న్యూస్ :** కూకట్పల్లి కేపీహెచ్బీ కాలనీ సర్దార్ పటేల్ నగర్ లో గల గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ బాషా రెండవ కుమారుడు షఫిక్ రెహమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్ యాజమాన్యం మరియు ఉ పాధ్యాయులకు షఫిక్ రెహమాన్ స్వీట్లు పంచిపెట్టి, ఆశీర్వాదం తీసుకున్నాడు. అనంతరం ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఉన్న వృద్ధులు మధ్య కేక్ ను కట్ చేసి, 180 మంది వృద్ధులకు భోజనాలు వడ్డించి, స్వీట్లు, పండ్లు పంపిణి చేశారు. గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ శ్రీనివాస్ వృద్ధుల తరుపున బాలుడికి సుఖ సంతోషాలతో జీవించాలని రానున్న రోజుల్లో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాషా కుమారుడు షారీఖ్ ఇక్బాల్, కుమార్తె మెహ్రూఖ్, విలేకరులు క్రాంతికుమార్, నర్సింహా, హేమంత్ సాగర్, శ్యామ్ సుందర్ , బాల కృష్ణ, సద్దాం హుస్సేన్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**గుండాలనేడు న్యూస్ :** గుండాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై నరేంద్ర మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్ వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి బండి యాదగిరి ఆవుల సాయి తేజ గుండాల బూత్ అధ్యక్షుడు నల్ల నరేష్ పాల్గొనడం జరిగింది.

# ప్రధాని తల్లిపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

### -భాజపా మండల అధ్యక్షులు రవికుమార్
### -రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ శ్రేణులు

**పాలకుర్తి, నేడున్యూస్:** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భాజపా మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆద్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి పై అనుచిత వాక్యాలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పతనాన్ని తట్టుకోలేక రోజు రోజుకు బిజెపి చెందుతున్న అభివృద్ధి నీజీర్ణించుకోలేక నరేంద్ర మోడీ తల్లిపై , నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని పద్ధతి మార్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ నియోజక వర్గ సోషల్ మీడియా నాయకులు రాంరావు, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,పట్టణ అధ్యక్షుడు పబ్బాసంతోష్,శ్రీనివాస్,కుమార్ తదితరులు పాల్గొన్నారు ..





## సిఐ దంపతుల ప్రత్యేక పూజలు

**పాలకుర్తి,నేడున్యూస్:** పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య పూజలు అందుకుంటూ కొలువై ఉన్నటువంటి గుడివాడ విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో గణపతి మండప కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ధూమాల కిషోర్



**పరకాల నేడు న్యూస్ :** పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ నూతన అధ్యక్షుడిగా ధూమాల కిషోర్. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా నియమించిన జిల్లా సేవల అధ్యక్షుడు బొచ్చు రామ్ చందర్ మరియు ఉమ్మడి 5 జిల్లాల కాంగ్రెస్ సేవాదళ్ ఇన్చార్జి సుంకరి శ్రీనివాసులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తనపై నమ్మకంతో మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా నియమించినందుకు గాను కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలు అందజేస్తానని తన మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో అంకితభావంతో నిజాయితీతో పార్టీకి సేవలు అందజేస్తానని తెలిపారు.



### అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**పరకాల నేడు న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మీద కాంగ్రెస్ గుండాలు చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పరకాల పట్టణ కేంద్రంలో మరియు నడి కూడా మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం పరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ నాయకులు కుక్కల విజయ్ కుమార్ మారేడుగో%శీ%డ భాస్కరాచారి, పల్లెబోయిన రామన్న, పావు శెట్టి శ్రీనివాస్, నాగెల్లి రంజిత్, దార్న సునీల్, ఆకుల రాంబాబు, గోనెల నరసింహ, నాగరాజు,కక్కు రాజు, సారంగ నరేష్, సాదా మధుకర్, గాజుల రంజిత్, దామ సతీష్, జన గాని రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



### పొంగిపొర్లుతున్న చెరువుల్లో

## ప్రమాదకరంగా చేపలవేట

**కామారెడ్డి జిల్లా, ఆగస్టు 30 నేడు న్యూస్ బ్యూరో, బాన్సువాడ:** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి వాగులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా స్థానికులు పట్టించుకోవడం లేదు. వరద ప్రవాహానికి దూరంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్న ప్పటికీ, స్థానికులు ఆ సూచనలను పట్టించుకోకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి చేపల వేట కొనసాగిస్తున్నారు. బాన్సువాడ మండలం కోనాపూర్‌లో చెరువు ప్రమాదకర స్థాయికి చేరి అలుగు పారుతోంది. నీటి ఉధృతి అధికంగా ఉన్నప్పటికీ స్థానికులు అలుగు వద్ద చేపలు పడుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇటీవల నస్రుల్లాబాద్ మండలం దుర్కి శివారు కల్వర్టు వద్ద చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. అధికారులు హెచ్చరి స్తున్నప్పటికీ కొంతమంది పట్టించుకోకుండా చేపలు పడుతున్నారు.




## వర్షం కారణంగా నష్టపోయిన కుటుంబాల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు

**కామారెడ్డి జిల్లా, ఆగస్టు 30 నేడు న్యూస్ బ్యూరో :** నసురుల్లా బాద్ మండలం పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో వర్షం కారణంగా నీట మునిగిన పంట పంట వివరాలను సేకరించి వారి తక్షణ సహాయంగా ఎకరానికి 25000 ఇవ్వాలీ అదేవిధంగా వర్షం కారణంగా కూలిపోయిన ఇళ్లకు తొందరగా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి మరియు వారి కుటుంబాలకు కనీస అవసరమైనటువంటి నిత్యవసర సరుకులు ప్రభుత్వం అందించాలి ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులు శేఖర్, పేరక రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చైనా చేరుకున్న ప్రధాని మోదీ

### ఏడేళ్ల తర్వాత తొలిసారి



**చైనా :** ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌కు చేరుకున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్–చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. చైనాలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జపాన్‌లో రెండు రోజుల పర్యటన అనంతరం ప్రధాని మోదీ చైనాకు చేరుకున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సులో పాల్గొనను న్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధి నేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో సమావేశం కాను న్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్– చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే. భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటన కొనసాగిందని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా భారత్– జపాన్‌ల మధ్య దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్లు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం సహా కీలకమైన ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

## ఉక్రెయిన్ పార్లమెంట్ మాజీ స్పీకర్ దారుణ హత్య



**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు ఓ వైపు చర్చలు జరుగుతున్నా.. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజురోజుకీ మరింత తీవ్రమవుతున్నాయి. గత రెండు రోజులుగా మాస్కో, కీవ్‌పై భారీ దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ పార్లమెంట్ మాజీ స్పీకర్ ఆండ్రీ పరుబీ దారుణ హత్యకు గురైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. లివివ్ ప్రాంతంలో ఆండ్రీ పరుబీని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు తెలిపారు. నిందితుల కోసం అధికారులు తీవ్ర గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారన్నారు. నిందితుడికి కఠిన శిక్ష విధిస్తామన్నారు. మరోవైపు డొనెట్స్క్ ప్రాంతంలోని ఓ గ్రామాన్ని తమ దళాలు అధీనంలోకి తీసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఉక్రెయిన్ క్షిపణి, విమానయాన సంస్థలతో పాటు, సైనిక, వైమానిక స్థావరాలపై కచ్చితమైన దాడులు చేస్తునట్లు పేర్కొంది. కాగా రాత్రి రష్యా జరిపిన సముద్ర డ్రోన్ దాడి కారణంగా ఉక్రెయిన్‌కు చెందిన అతిపెద్ద నౌక ధ్వంసమై మునిగిపోయింది. మాస్కో డ్రోన్ దాడిలో 17మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య మూడేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతోనూ మంతనాలు సాగిస్తున్నారు. శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా మళ్లీ దాడుల తీవ్రతను పెంచడం గమనార్హం. తమతో చర్చలు జరపకుండా.. మాస్కో దాడులు కొనసాగిస్తుండడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండిస్తున్నారు. చర్చలకు రాకుండా పుతిన్ తమ దేశంపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగిస్తున్నారని.. శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

### 170 గంటలకు పైగా భరతనాట్యం చేసి..

## గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి..



**కర్ణాటక :** కర్ణాటకలోని మంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిణి విదుషి దీక్ష 170 గంటలకు పైగా నిరంతరాయంగా భరతనాట్యం చేసి.. 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో చోటుదక్కించుకుంది. ఆగస్టు 21 మధ్యాహ్నం 3.30 గంటలకు నాట్యం ప్రారంభించిన దీక్ష ఇప్పటికే 170 గంటలు పూర్తి చేయగా.. మొత్తం 216 గంటల పాటు నాట్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రంతో ఆ రికార్డును చేరుకొనే అవకాశం ఉంది. ఇటీవల కర్ణాటకకు చెందిన రెమోనా 170 గంటల పాటు భరతనాట్యం చేసి గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం విదుషి దీక్ష, రెమోనా రికార్డ్‌ను అధిగమించింది. రత్న సంజీవ కళామండలి ఆధ్వర్యంలో విదుషి దీక్ష భరతనాట్య ప్రదర్శన ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆసియా హెడ్ డాక్టర్ మనీష్ విష్ణోయ్ మాట్లాడుతూ.. విదుషి దీక్ష అసాధారణ ప్రతిభను, పట్టుదలను అభినందించారు. చిన్న గ్రామం, సాధారణ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ పట్టుదలతో ప్రపంచ రికార్డు సాధించడం గొప్ప విషయమన్నారు. 216 గంటల పాటు నాట్యం చేయాలనే లక్ష్యంతో ఆమె ఇంకా నృత్యాన్ని కొనసాగిస్తోందన్నారు.

## 50 ఆయుధాలకే.. పాక్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది: ఐఏఎఫ్ అధికారి




**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రదాడికి గట్టి బదులిస్తూ భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి సంబంధించిన సరికొత్త వివరాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ వెల్లడించారు. ఈమేరకు ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ తో భారత బలగాలు అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను ఛేదించాయి. దాంతో దాయాది కాళ్లబేరానికి వచ్చింది. అందుకోసం వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని ఆయన వెల్లడించారు. "యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే. ముగించడం అంత సులువైన పని కాదు. దానిని దృష్టిలోపెట్టుకొని మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మోహరింపులు చేపట్టాం" అని ఆయన వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంట నాలుగు రోజులపాటు కచ్చితమైన లక్ష్యాలతో చేసిన మిసైల్ దాడులతో మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చిందని పేర్కొన్నారు. ఆపరేషన్‌లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యాలతో పాటు మరికొన్ని కొత్త విజువల్స్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దుర్ఘటనకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఏప్రిల్ 29న ఉగ్ర లక్ష్యాలను షార్ట్‌లిస్ట్ చేసుకున్నామని చెప్పారు. మే 5న ఆపరేషన్ నిర్వహించాలనుకుంటున్న తేదీ, సమయం నిర్ణయమైందని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ :** పదవీకాలం మిగిలి ఉన్నప్పటికీ.. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా అందుకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 అసెంబ్లీ ఎన్నికల్లో అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. ఆ సమయంలో రూల్స్ కమిటీకీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పింఛనుకు అర్హులు. అలాగే వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. అదే 80 ఏళ్లు దాటితో అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ మాజీ ఉపరాష్ట్రపతి వయసు 74 ఏళ్లు. దాంతో ఆయనకు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది. ఈ పింఛను దరఖాస్తు అందిందని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని వెల్లడించారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ధన్‌ఖడ్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. లోక్‌సభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. 2003లో భాజపాలో చేరారు. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులైన ధన్‌ఖడ్.. రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే అనూహ్యంగా వైదొలిగారు. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ఆ సందర్భంగా ప్రకటించారు.



### అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా

## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

**పరకాల, నేడు న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మీద కాంగ్రెస్ గుండాలు చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పరకాల పట్టణ కేంద్రంలో నడి కూడా మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం పరకాల రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ నాయకులు కుక్కల విజయ్ కుమార్ మారేడుగో%శీ%డ భాస్కరాచారి, పల్లెబోయిన రామన్న, పావు శెట్టి శ్రీనివాస్, నాగెల్లి రంజిత్, దార్న సునీల్, ఆకుల రాంబాబు, గోనెల నరసింహ, నాగరాజు,కక్కు రాజు, సారంగ నరేష్, సాదా మధుకర్, గాజుల రంజిత్, దామ సతీష్, జన గాని రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన ఏసిపి

**పరకాల నేడు న్యూస్ :** పురపాలక సంఘం పరకాల గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జనా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గాను శనివారం రోజున పరకాల ఆర్డిఓ కే. నారాయణ పరకాల ఏసీపీ సతీష్ బాబు మున్సిపల్ కమిషనర్ శ్రీమతి. కె. సుష్మ, ఎమ్మార్వో శ్రీమతి విజయలక్ష్మి . మరియు విద్యుత్ శాఖ ఏ. ఈ రాజ కుమార్ గణేష్ నిమజ్జనానికి గాను చలివాగు ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు వినాయక నిమర్జనం ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న క్రైను, లైటింగ్ మరియు జెసిబి డోజర్లను ఉపయోగించి ముళ్ళపదులను తొలగింపు చేస్తూ అట్టి ప్రదేశంలో భూమిని చదును చేయటం అలాగే నిమర్జనం ప్రాంతంలో సిబ్బందిని సమకూర్చటం మరియు బారికెట్ల నిర్మాణము పట్టణంలో అన్ని వార్డులలో గుంతల వద్ద రోడ్లను వెట్ మిక్స్‌తో పూడ్చడం వంటి పనుల పై చర్చించి పలు సలహాలు సూచనలు అందించడం జరిగింది. అలాగే రోడ్ల ప్రక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. నిమజ్జనా సమయంలో పరకాల ప్రజలు భక్తులు పోలీస్ శాఖ కి అధికారులకి సహకరించాలని కోరారు



## ప్రజావాణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించారు: జిల్లా కలెక్టర్

**వరంగల్, నేడు న్యూస్ బ్యూరో:** వరంగల్ జిల్లా పరిధిలో పెండింగ్లో ఉన్న వృద్ధుల, దివ్యాంగుల ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో వృద్ధులు దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.



## పోలీసు జాగిలానికి పదవి విరమణ

**వరంగల్, నేడు న్యూస్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్లో 12 వసంతాలు సేవలందించిన పోలీస్ జాగిలం బ్రో నో కు అధికారులు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ లో సుదీర్ఘ కాలంగా సేవలందించిన బ్రో నో ను ఘనంగా సత్కరించారు. ట్రాకర్ జగిలంగా గుర్తించబడిన బ్రో నో కమిషనరేట్లో 15 కీలకమైన కేసుల్లో నిందితులను గుర్తించింది . ఈ జాగిలం హంగులర్గా ఏ ఎస్ ఐ ఆనంద్ వ్యవహరించారు.




## నువ్వు నాకు దూరమైనవే బుజ్జమ్మ సాంగ్ ఆవిష్కరణ..

**పరకాల నేడు న్యూస్ :** పట్టణంలోని దర్శకుడు నగేష్ మెంగాని, నటినటులుగా మోర్తాల అనిల్ క్రిష్ణ, ఉప్పాడ రోహిణి రెడ్డి, అజయ్ మెంగాని గాత్రంలో నువ్వు నాకు దూరమైనవే బుజ్జమ్మ సాంగ్ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం 31ఆగస్టు ఉదయం 9గంటలకు యూట్యూబ్ లో అని మ్యూజిక్ ఛానల్ లో విడుదల కానున్న నూతన సాంగ్ పరకాల సిఐ క్రాంతి కుమార్, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో సాంగ్ విడుదల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో నటించి నిర్మాతగా వ్యవహరించిన మోర్తాల అనిల్ క్రిష్ణ, వాసు, పున్నం చందర్, మల్లికార్జున్, కిరణ్ రెడ్డి, కార్తీక్, రాజేష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనాలు.. మెడికల్ సిటీ

## నీతా అంబానీ కీలక ప్రకటన



రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ కీలక ప్రకటన చేశారు. ముంబయివాసుల కోసం అత్యాధునిక మెడికల్ సిటీతో పాటు కోస్టల్ గార్డెన్స్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీటిని త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని, ప్రకృతి సోయగాలను అందించడానికి దాదాపు 130 ఎకరాల్లో కోస్టల్ రోడ్ గార్డెన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు నీతా అంబానీ పేర్కొన్నారు. ఇందులోభాగంగా రోడ్డు పొడవునా చెట్లు, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పూలమొక్కలతో ఈ ఉద్యానవనాలను అందంగా రూపుదిద్దుతామన్నారు. దీనిద్వారా ముంబయి ప్రజలు ప్రకృతిని, సముద్రతీరాల వద్ద అందమైన సూర్యోదయాలను అస్వాదించవచ్చన్నారు. ముంబయి ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తాము ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కోస్టల్ రోడ్ గార్డెన్‌లు పర్యావరణం-అభివృద్ధి మధ్య సమతుల్యతను సూచించేలా.. ముంబయికి తల మా నికంగా ఉ ంటాయని ఆకాం క్షించారు. అంతేకాకుండా రిల యన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముంబయి మధ్యలో 2,000 పడ కలతో మెడికల్ సిటీని నిర్మించనున్నట్లు నీతా అంబానీ పేర్కొన్నా రు. ఇది కేవలం ఆసుపత్రి మా త్రమే కాదని, ఇందులో ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్స్ సెంట ర్లు, అత్యాధునిక వైద్య సాంకేతికత వంటి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. దేశంలో, ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు, అనుభవం ఉన్న వైద్యులు ఇక్కడ సేవలు అందిస్తారన్నారు. ముంబయిని అభివృద్ధి చేయడం, అక్కడి ప్రజలకు అత్యున్నత వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌లు చేపడుతున్నామన్నారు.






### భారత్-చైనా..
## భారీగా వాణిజ్య అంతరం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్-చైనాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ చెబుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు బీజింగ్‌లో అడుగుపెట్టిన మోదీ.. అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోనూ భేటీ కానున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య లోటు తదితర అంశాలపైనే ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటును ఓసారి పరిశీలిస్తే..

### భారీ అంతరం..

చైనాతో వాణిజ్య లోటుపై పదే పదే ఆందోళన వ్యక్తం చేస్తోన్న భారత్.. అక్కడి మార్కెట్‌లో మన వస్తువులకు కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయని చెబుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 14.25 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను చైనాకు భారత్ ఎగుమతి చేయగా.. ఇదే సమయంలో 113.5 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. మొత్తంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు భారీగా ఉంది. 2003-04లో ఈ వాణిజ్య లోటు 1.1 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ప్రస్తుతం 99.2 బిలియన్ డాలర్లకు పెరిగింది.

### చైనాపై ఆధారం..

ఏటా చైనా నుంచి భారత్ అనేక వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. జీటీఆర్ఐ ప్రకారం.. ఫార్మా, నిర్మాణ రంగం మొదలు ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక శక్తి, నిత్యవసర వస్తువులపై భారీ స్థాయిలో పొరుగు దేశంపై ఆధారపడింది. భారత్‌కు అవసరమయ్యే ఎరిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్ 97.7శాతం చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్నామంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

### కొన్ని 90 శాతానికిపైగా..

ఎలక్ట్రానిక్స్ విషయానికొస్తే.. 96.8శాతం సిలికాన్ వేఫర్లు, పునరుత్పాదక శక్తి వనరులైన సోలార్ సెల్స్ 82శాతం, 75.2శాతం లిథియం-అయాన్ బ్యాటరీలను బీజింగ్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. నిత్యం వాడే ల్యాప్‌టాప్‌లు (80.5శాతం), ఎంబ్రాయిడరీ పనిముట్లు (91.4శాతం), విస్కోస్ నూలు (98.9శాతం)కు చైనాపైనే ఆధారపడ్డాం. ఇలా అనేక వస్తువులపై పూర్తిగా పొరుగు దేశంపై ఆధారపడటం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ప్రోత్సాహక పథకాలతో...

చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులు ముడి పదార్థాలు, ఇంటర్మీడియట్ వస్తువులతోపాటు ఎలక్ట్రానిక్, మొబైల్ ఫోన్లు విడిభాగాలు, ఫార్మా ముడి పదార్థాలేనని వాణిజ్య శాఖ చెబుతోంది. దేశీయ సరఫరా-డిమాండ్ మధ్య అంతరం వల్లే ఈ వర్గాల దిగుమతులపై భారత్ ఆధారపడుతోందని పేర్కొంది. ఆయా రంగాల్లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సహక పథకాలతోపాటు కొన్ని రకాల చైనా వస్తువులపై సుంకాలు పెంచడం వల్ల అక్కడి నుంచి వచ్చే దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.



## టీమ్ఇండియాకు ఎవరు ఓపెనర్లుగా ఉండాలంటే : సురేశ్ రైనా

వన్డే వరల్డ్ కప్ 2026కు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. చివరిసారిగా 2024లో వెస్టిం డీస్ వేదికగా జరిగి టీ20 వరల్డ్ కప్‌లో టీమ్ఇండియా విజేతగా నిలిచింది. అప్పుడు రోహిత్ శర్మ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ నేపథ్యంలో 2026 వన్డే వరల్డ్ కప్‌ను కూడా కైవసం చేసుకోవాలని టీమ్ఇండియా క్రికెటర్లు, అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా.. రానున్న వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు తరఫున ఎవరెవరు ఓపెనర్లుగా వస్తే బాగుంటుందో తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. 'ఓపెనర్‌గా నా మొదటి ఎంపిక యశస్వి జైస్వాల్. మరో ఓపెనర్ రేసులో ప్రియాంశ్ ఆర్య, అభిషేక్ శర్మ, సంజు శాంసన్, కేఎల్ రాహుల్ ఉన్నారు. రుతురాజ్ గైక్వాడ్ కూడా చాలా పరుగులు చేశాడు. కానీ నేను మరో ఓపెనర్‌గా అభిషేక్ శర్మను ఎంపిక చేసుకుంటాను. అప్పటికి టీ20 జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్ అవుతాడేమో ఎవరికి తెలుసు. గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు' అని సురేశ్ రైనా ఓ యూట్యూబ్ ఛానల్‌లో తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. యశస్వి జైస్వాల్ టీమ్ఇండియా తరఫున ఇప్పటి వరకు 23 టీ 20 మ్యాచ్‌లు ఆడి 723 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి. 100 అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. అభిషేక్ శర్మ ప్రస్తుతం ఐసీసీ టీ20 బ్యాటర్ల జాబితాలో 829 పాయింట్లతో ప్రథమ స్థానంలో ఉన్నాడు. అతడు టీమ్ఇండియా తరఫున 17 టీ20 మ్యాచుల్లో 535 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలున్నాయి. 135 అతడి వ్యక్తిగత అత్యధిక పరుగులు.



## ధోనీకి బీసీసీఐ స్పెషల్ ఆఫర్..
### గంభీర్ అంగీకరిస్తాడా?

ఎంఎస్ ధోనీ భారత్‌కు రెండు ప్రపంచ కప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన సారథి. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పటికీ తన మాయాజాలంతో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లోనే ఆడుతోన్న విషయం తెలిసిందే. వచ్చే ఎడిషన్‌లో బరిలోకి దిగుతాడా? లేదా? అనేది ఇంకా తెలియరాలేదు. ఈ క్రమంలో ధోనీకి భారత క్రికెట్ బోర్డు స్పెషల్‌గా ఓ ఆఫర్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. 2021 టీ20 ప్రపంచకప్ సమయంలో ధోనీని బీసీసీఐ మెంటార్‌గా నియమించుకుంది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈసారి మాత్రం అలా షార్ట్‌టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని అతడి చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని భావిస్తున్నట్లు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. అందుకే, మరోసారి మెంటార్‌గా ధోనీని నియమించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మరి మాజీ కెప్టెన్ అందుకు అంగీకరిస్తాడా? లేదా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### ప్రధాన కోచ్ ఏమంటాడో?

ప్రస్తుతం టీమ్ఇండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉన్నాడు. మెంటార్‌గా ధోనీ విషయంలో అతడు సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ధోనీ నాయకత్వంలో గెలిచిన వన్డే, టీ20 ప్రపంచకప్ జట్లలో గంభీర్ కూడా సభ్యుడే. అప్పుడు క్రెడిట్ అంతా సారథిగా ధోనీకి ఇవ్వడం సరికాదంటూ ఆ తర్వాత చాలా సందర్భాల్లో గంభీర్ వ్యాఖ్యానించాడు. జట్టు కలసికట్టుగా ఆడితేనే విజయాలు వరిస్తాయని చెప్పే గంభీర్.. ధోనీ వంటి దిగ్గజ క్రికెటర్‌ను తనకంటే కాస్త పైపదవిలో ఉంచేందుకు ఇష్టపడతాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇటీవల వీరిద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో ఉన్న వీడియోలు వైరల్‌గా మారాయి. అందులో ఇద్దరూ సరదాగానే సంభాషించుకోవడం గమనార్హం.

# టీమ్ఇండియా - ఆస్ట్రేలియా మ్యాచ్‌లు

### ఇండియన్ ఫ్యాన్ జోన్స్ టికెట్ల అమ్మకాలు పూర్తి



టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించ నుంది. దీనిలో భాగంగా ఈ రెండు జట్లు మూడు వన్డేలు, అయిదు టీ 20ల్లో తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఎనిమిది వేదికలకు సంబంధించి ఇండియన్ ఫ్యాన్ జోన్స్ టికెట్ల అమ్మకాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా ధ్రువీకరించింది. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటనను కూడా విడుదల చేసింది. దీనికి తోడు సిడ్నీ, కాన్‌బెర్రాలో పబ్లిక్ టికెట్లు కూడా హాట్ కేకుల్లా పూర్తిగా అమ్ముడయ్యాయి. 'ఇంకా 50 రోజుల సమయం ఉండగానే ఆస్ట్రేలియా, ఇండియా మధ్య జరగబోయే మూడు వన్డేలు, అయిదు టీ20లకు సంబంధించి ఇండియన్ ఫ్యాన్ జోన్స్ టికెట్ల అమ్మకాలు పూర్తయ్యాయి. అభిమానుల నుంచి వచ్చిన ఈ విశేష స్పందనకు మేం ఆనందం వ్యక్తం చేస్తున్నాం. రెండు గొప్ప జట్ల మధ్య పోరాటాన్ని ఆస్వాదించేలా అభిమానులకు మంచి వాతావరణం కల్పిస్తాం. అందు కోసం ఏర్పాటు చేస్తాం' అని క్రికెట్ ఆస్ట్రేలియా ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ జోయల్ మోరిసన్ వెల్లడించారు.

### టీమ్ఇండియా- ఆస్ట్రేలియా షెడ్యూల్ ఇదే..

**వన్డే మ్యాచ్‌లు..**

- అక్టోబర్ 19 - మొదటి వన్డే - పెర్త్ స్టేడియం, పెర్త్
- అక్టోబర్ 23 - రెండో వన్డే - అడిలైడ్ ఓవల్, అడిలైడ్
- అక్టోబర్ 25 - మూడో వన్డే - ఎస్‌సీజీ, సిడ్నీ

**టీ20 మ్యాచ్‌లు..**

- అక్టోబర్ 29 - మొదటి టీ 20 - మనుకా ఓవల్, కాన్ బెర్రా
- అక్టోబర్ 31 - రెండో టీ 20 - ఎంసీజీ, మెల్‌బోర్న్
- నవంబర్ 2 - మూడో టీ 20 - బెల్లెరివ్ ఓవల్, హెూబర్ట్
- నవంబర్ 6 - నాలుగో టీ 20 - గోల్డ్ కోస్ట్ స్టేడియం, గోల్డ్ కోస్ట్
- నవంబర్ 8 - అయిదో టీ 20 - ది గబ్బా, బ్రిస్బేన్

### రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవికి
# రాహుల్ ద్రవిడ్ గుడ్‌బై



భారత మాజీ క్రికెటర్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవి నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఫ్రాంఛైజీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ఆర్ఆర్‌కు సేవలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పింది. గత ఐపీఎల్ సీజన్ ముందు వరకు భారత కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ద్రవిడ్.. తర్వాత ఆర్ఆర్‌కు వచ్చాడు. అయితే, కాలికి గాయం కావడంతో కట్టుతోనే జట్టు వెంట ప్రయాణించిన వీడియోలు అప్పుడు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎందుకు కోచ్ బాధ్యతలు వదిలేశాడనేది తెలియలేదు. "ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే రాహుల్ ద్రవిడ్ తన పదవి నుంచి వైదొలిగారు. రాజస్థాన్‌తో చాలా కాలంపాటు ప్రయాణించారు. ఆటగాళ్లపై ఆయన ప్రభావం చాలా ఉంది. ఫ్రాంఛైజీలో అద్భుతమైన సంప్రదాయం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. ఫ్రాంఛైజీలో మరింత ఉన్నతమైన స్థానం ఇస్తామని ఆఫర్ చేసినా వద్దని తిరస్కరించారు. రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు, అభిమానుల నుంచి ద్రవిడ్‌కు ధన్యవాదాలు చెబుతున్నాం" అని ఆర్ఆర్ పోస్టు చేసింది. 2024లో టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ సాధించిన సమయంలోనే రాహుల్ ద్రవిడ్ భారత్ కోచ్‌గా తన పదవీకాలం పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత అదే ఏడాది రాజస్థాన్ రాయల్స్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ ఫ్రాంఛైజీతో అతడికి మంచి అనుబంధం ఉంది. గతంలో ఆ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటిం

### ఆర్సీబీ 'కేర్స్' మొదలైంది..
# ఒక్కో ఫ్యామిలీకి రూ.25 లక్షలు




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ సంబరాలు విషాదంగా మారిన సంగతి తెలిసిందే. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీని నెగ్గిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లను సత్కరించేందుకు పెద్ద కార్యక్రమం నిర్వహించారు. అయితే, అభిమానులు విపరీతంగా రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో కర్ణాటక ప్రభుత్వం, ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అప్పుడే ఆర్సీబీ రూ.10 లక్షలు, ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. ఇటీవల అభిమానులకు మద్దతుగా ఉండేందుకు ఫ్రాంఛైజీ 'ఆర్సీబీ కేర్స్' అంటూ తీసుకొచ్చింది. అందులోభాగంగా తాజాగా బాధిత కుటుంబాలకు ఆర్థికసాయాన్ని రూ.25 లక్షలకు పెంచుతూ ఓ ప్రకటన జారీ చేసింది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేసింది. "జూన్ 4.. మా హృదయం ముక్కలైన రోజు. ఆర్సీబీ ఫ్యామిలీకి చెందిన 11 మందిని కోల్పోయాం. బెంగళూరు జట్టు గౌరవంలో వారంతా భాగం. ఇప్పుడు వారు లేకపోవడం ఎంతో బాధాకరం. కానీ, వారి జ్ఞాపకాలు గుర్తుండిపోతాయి. అయితే, ఎంత డబ్బు ఇచ్చినా వారు లేని లోటును తీర్చలేం. అయితే, ఆర్థికంగా ఆ కుటుంబాలకు కాస్త మద్దతుగా ఉండాలని నిర్ణయించాం. అందులోభాగంగా బాధిత ఫ్యామిలీకి రూ.25 లక్షలు చొప్పున అందజేస్తాం. కేవలం ఆర్థికంగానే కాకుండా.. వారి కుటుంబాలకు ఎలాంటి అవసరమైనా మద్దతుగా నిలుస్తాం. ఇది ఆర్సీబీ కేర్స్ ఆరంభం. భవిష్యత్తులోనూ వారి గౌరవానికి భంగం కలిగించకుండా చర్యలు తీసుకుంటాం. అభిమానుల ఆకాంక్ష మేరకు ప్రతి అడుగు వేస్తాం" అని ఆర్సీబీ వెల్లడించింది.




### అమెజాన్ ప్రైమ్, ఫ్లిప్‌కార్ట్
## బ్లాక్ మెంబర్‌షిప్..

పండగ సీజన్‌కు ఇ-కామర్స్ సంస్థలు సిద్ధమవుతున్నాయి. ప్రతియేడులానే ఈసారి కూడా అమెజాన్‌లో గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్స్, ఫ్లిప్‌కార్ట్‌లో బిగ్‌బిలియన్ డేస్ సేల్స్ పేరుతో ముందుకురానున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు ఒకరోజు ముందుగానే సేల్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుంటుంది. ఈక్రమంలోనే అమెజాన్ ప్రైమ్‌కు పోటీగా ఫ్లిప్‌కార్ట్ ఇటీవల బ్లాక్ మెంబర్‌షిప్‌ను ప్రవేశపెట్టింది. మరి ఈ రెండు సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్లలో దేంట్లో ఏమేం ప్రయోజనాలు లభిస్తాయో చూద్దాం.

### సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర

అమెజాన్ ప్రైమ్‌కు యూజర్లు నెలవారీ సబ్‌స్క్రిప్షన్ అయితే రూ.299, త్రైమాసికానికి రూ.599, ఏడాదికి రూ.1,499 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. వీటితో పాటు ప్రైమ్‌లైట్ ధర రూ.799, రూ.399కి ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ అందుబాటులో ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్‌షిప్ కేవలం ఏడాది ప్లాన్ కింద మాత్రమే లభిస్తోంది. వాస్తవానికి దీని ధర రూ.1,499 కాగా.. ఈనెలాఖరు వరకు రూ.990కే అందుబాటులో ఉంటుంది. ఒకసారి సబ్‌స్క్రిప్షన్ కొనుగోలు తీసుకున్నాక రీఫండ్ ఆప్షన్ ఉండదు.

### షాపింగ్.. డీల్స్..

అమెజాన్ ప్రైమ్ ప్రధానంగా ఫాస్ట్ డెలివరీపై దృష్టిపెడుతుంది. ఫ్రీ వన్‌డే, సేమ్ డే డెలివరీలు, ప్రత్యేక ప్రైమ్ డే ఆఫర్లు, లైటినింగ్ డీల్స్‌తో పాటు సేల్ సమయంలో ప్రైమ్ మెంబర్లకు ముందుగా యాక్సెస్ లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మాత్రం క్యాష్‌బ్యాక్, రివార్డ్‌లపై దృష్టిపెడుతోంది. ప్రతి కొనుగోలుపై 5 శాతం సూపర్‌కాయిన్స్ క్యాష్‌బ్యాక్ (నెలకు గరిష్ఠంగా 800 సూపర్‌కాయిన్స్ వరకు) అందిస్తోంది. అదనంగా బ్లాక్ డీల్స్‌లో ప్రత్యేక డిస్కౌంట్లు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్‌పై ఆఫర్లు, బ్లాక్ మెంబర్లకు ముందుగా యాక్సెస్ వంటివి అందిస్తోంది. ముఖ్యంగా క్లియర్‌ట్రిప్, ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ ద్వారా విమాన టికెట్ల రద్దు లేదా రీషెడ్యూల్‌ను కేవలం రూ.1కే చేసుకొనే సదుపాయం కల్పిస్తోంది.

### వినోదం

అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో షాపింగ్ ప్రయోజనాలతోపాటు ప్రైమ్ వీడియో ఉచితంగా లభిస్తుంది. ఇందులో భారతీయ, అంతర్జాతీయ కంటెంట్, ప్రైమ్ మ్యూజిక్, ప్రైమ్ రీడింగ్ (ఇ-బుక్స్, మ్యాగజైన్లు), ప్రైమ్ గేమింగ్ వంటి లభిస్తాయి. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ మెంబర్‌షిప్‌లో ఏడాది పాటు రూ.1,490 విలువ గల యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. దీంతో యూట్యూబ్‌ను యాడ్స్ లేకుండా వీక్షించొచ్చు. బ్యాక్‌గ్రౌండ్ ప్లే ఆప్షన్ ద్వారా ఆడియో మాత్రమే వినొచ్చు. ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్లు, యూట్యూబ్ మ్యూజిక్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి.

Printed, published and owned by VELLENKI JAYAPAL REDDY, printed at M/s KAKATIYA PRINTERS, H-No: 24-91/72/1, Block No. 29, Plot Nos 72, 73 and 74, Lakshminarayana Nagar IDA Uppal, Uppal Mandal, Medchal-Malkajgiri Dist, Telangana-39, Published at H-No: 3-125/92/86, Anaghapuri Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri Dist, Telangana- 92, Editor: VELLENKI JAYAPAL REDDY, Cell No: 9346984911, 9133445456, RNI NO: TELTEL/2023/84471, website: www.nedudailynews.com, e-mail: vellenkijayapalreddy@gmail.com